
సాక్షి పల్నాడు

శనివారం । 20 । ఏప్రిల్ । 2024



నేడు దోకిపర్రులో ఆలయ వార్షికోత్సవం

మేడికొండూరు: దోకిపర్రులోని రుక్మిణీ సత్య భామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించనున్నారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 507.90 అడుగుల వద్ద ఉంది. కుడికాలువకు 5,496 క్యూసెక్కులు విడుదలవుతోంది.



దుర్గమ్మ సేవలో..

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మను రాష్ట్ర ఎన్నికల వ్యయ పరిశీలకుడు సౌరభ్‌శర్మ శుక్రవారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఆయనకు అధికారులు స్వాగతం పలికారు.

న్యూస్‌రీల్

చందోలులో ఘనంగా హరిద్ర శృంగారార్చన



పిట్టలవానిపాలెం: మండలంలోని చందోలులో గల శ్రీ బగళాముఖి అమ్మవారి దేవాలయంలో శుక్రవారం హరిద్ర శృంగారార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి మాట్లాడుతూ అమ్మవారి దేవాలయంలో ప్రతి శుక్రవారం మగ పిల్లలకు వివాహ దోషాలు తొలగి శీఘ్రంగా వివాహం జరగడానికి గానూ ప్రత్యేకంగా హరిద్ర శృంగార్చనను పసుపు కొమ్ములతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బండ్లమ్మ వారిని మహా గౌరీ దేవిగా అలంకరించారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మోదుగుల ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు పర్యవేక్షించారు.

వైభవంగా ఊయల సేవ



తెనాలి అర్బన్: శ్రీ క్రోధి నామ సంవత్సర చైత్ర మాస ఏకాదశి సందర్భంగా బోసు రోడ్డులోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామికి అర్చకులు రొంపిచర్ల చక్రవర్తి శుక్రవారం ప్రత్యేక పూజలు, ఉయ్యాల సేవను వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామికి అర్చన, అనంతరం సంకీర్తన కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమాల్లో ఉభయదాతలు అందె బాలచంద్రమౌళి, రాజేశ్వరి, తన్మయి, కొండపి వసుంధర పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం కోసం పోరాడిన గౌతు లచ్చన్న



సత్తెనపల్లి: ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలూ పోరాడిన కారణజన్ముడు సర్దార్ గౌతు లచ్చన్న అని బీసీ సంఘాల నాయకులు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా పట్టణంలోని వడ్డవల్లి పోలేరమ్మ తల్లి గుడి వద్ద బీసీ సంఘ నాయకుడు ఉప్పాల విజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం గౌతు లచ్చన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ దేశంలో సర్దార్ అనే బిరుదు వల్లభాయ్ పటేల్, గౌతు లచ్చన్నకు మాత్రమే ఉందన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు తుళ్లూరు నరసింహారావు, కంటూ వెంకట్రామయ్య, కొమర పాపారావు, పత్తిపాటి హరేకృష్ణ, జల్లెడ రాములు, పిక్కల శివ, ఉప్పాల గోవిందమ్మ, చింకా అంకమ్మరావు, తుళ్లూరి బాల చెన్నయ్య, ఆరేపల్లి పెద్దబాబు, తుళ్లూరి రమేష్ బాబు, బి కమలాకర్, షేక్ చిన్న షరీఫ్, కొమర నరసింహారావు, తుళ్లూరి అర్జునరావు, బైలడుగు కృష్ణంరాజు, మల్లాల గురవయ్య, చింతపల్లి లాజర్, కె.దస్తగిరి, గుంటూరు గోవింద, గొట్టం వెంకటేష్, చావల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

యార్డులో 77,908 బస్తాల మిర్చి విక్రయం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 67,994 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 77,908 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ. 17,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 19,500 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.11,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 59,032 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్‌యార్డులో శుక్రవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.4800, గరిష్ట ధర రూ.6500, మోడల్ ధర రూ.5700 వరకు పలికింది.

అట్టహాసం.. కోలాహలం

- వైఎస్సార్ సీపీ గుంటూరు లోక్‌సభ అభ్యర్థి కిలారి నామినేషన్ దాఖలు
- తరలివచ్చిన వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు



గుంటూరులో నామినేషన్ కార్యక్రమానికి హాజరైన జనసందోహం

పట్నంబజారు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య నామినేషన్ దాఖలు కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. కృష్ణనగర్‌లోని తన నివాసం నుంచి కిలారి బయలుదేరి పట్టాభిపురం ఓవర్‌బ్రిడ్జి మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. రోశయ్య వెంట శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, తెనాలి, పొన్నూరు అసెంబ్లీ అభ్యర్థులు అన్నాబత్తుని శివకుమార్, అంబటి మురళీకృష్ణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, వంగవీటి నరేంద్రలు ఉన్నారు. తీన్‌మార్ డప్పులు, కేరళ సంప్రదాయ డప్పులు, జానపద నృత్యం, గీతాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. రోశయ్య నామినేషన్ పత్రాలను కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డికి అందజేశారు. నగరంపాలెంలోని మూడు బొమ్మల సెంటర్ మీదుగా తిరిగి పట్టాభిపురంలోని స్వామి థియేటర్ వరకు ప్రదర్శనగా వచ్చారు. భారీ గజమాలతో స్వాగతం పలికి పార్టీ నేతలు, కార్యకర్తలు వారి అభిమానాన్ని చాటుకున్నారు.



అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి కిలారి, పక్కన ఎమ్మెల్యే గిరి, ఎమ్మెల్సీ ఏసురత్నం, అంబటి

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా...

గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ గుంటూరు పార్లమెంట్ గడ్డపై వైఎస్సార్ సీపీ జెండాను ఎగురు వేస్తామన్నారు. కనీసం స్థానిక సమస్యలు కూడా తెలియని వ్యక్తులను టీడీపీ తమ అభ్యర్థులుగా పోటీలో నిలిపిందని విమర్శించారు. గత పదేళ్లలో టీడీపీ ఎంపీని చూసిన పాపాన పోలేదని, ప్రస్తుతం పోటీలో ఉన్న అభ్యర్థిని చూడాలంటే వీసా, పాస్‌పోర్ట్ తీసుకుని అమెరికా వెళ్లాలని ఎద్దేవా చేశారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే సత్తా తనకుందని స్పష్టం చేశారు. పార్లమెంట్ అభ్యర్థిగా తనని ఆశీర్వదించాలని కోరారు.

సంక్షేమమే ధ్యేయంగా పాలన

ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చరిత్రలో ఏ ఒక్క ముఖ్యమంత్రి తీసుకు రాలేదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రజలకు సేవ చేయటమే పరమావధిగా ముందుకు సాగుతున్న జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిలారి రోశయ్య, ఏడు నియోజకవర్గాల అసెంబ్లీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని తిరిగి స్థాపించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో అభ్యర్థుల ఎంపికలో సీఎం అన్ని కోణాల్లో ఆలోచించే నిర్ణయం తీసుకుంటారని, రోశయ్యకు ఇవ్వటం ద్వారా గెలుపు తథ్యమని భావించే ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దించారన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ శంకర్‌విలాస్ ఓవర్ బ్రిడ్జికి సంబంధించి పూర్తిస్థాయిలో కేంద్ర ప్రభుత్వంలో చర్చించాల్సిన పరిస్థితుల్లో.. ఏ ఒక్క రోజైనా ఎంపీ వస్తాడేమో అని చూసిన సందర్భాలు ఉన్నాయని, కనీసం ఆయన కనపడిన పాపాన పోలేదన్నారు. అందుకే పక్కా లోకల్ అయిన రోశయ్యను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అవ్వటం తథ్యమన్నారు. పొన్నూరులో జరిగే తన నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు, పలు కార్పొరేషన్‌ల చైర్మన్‌లు, డైరెక్టర్‌లు, జిల్లా కమిటీ నేతలు, పలు అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేటర్‌లు, డివిజన్ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీటీలు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు ఎంపీ అభ్యర్థిగా కిలారి నామినేషన్

గుంటూరు వెస్ట్: వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా కిలారి వెంకట రోశయ్య శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఆయన వెంట సతీమణితోపాటు శాసనమండల చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ఉన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో రోశయ్య విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఒక ఎంపీ సీటుతోపాటు ఏడు శాసనసభ స్థానాలు వైఎస్సార్ సీపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు తమ పార్టీని విజయం వైపు తీసుకెళుతున్నారన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన కార్యక్రమాలు తమ విజయాలకు బాటలు వేస్తాయన్నారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న కిలారి రోశయ్య

అభ్యర్థుల ఆస్తుల వివరాలు

నరసరావుపేట: పల్నాడు జిల్లా నరసరావుపేట వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. టీడీపీ అభ్యర్థిగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. వారు అఫిడవిట్‌లో పేర్కొన్న వారి ఆస్తుల వివరాలు ఇలా ఉన్నాయి..

డాక్టర్ గోపిరెడ్డి ఆస్తి ఇలా...

వివిధ బ్యాంకుల్లో డాక్టర్ గోపిరెడ్డికి రూ.15లక్షలు, ఆయన భార్య డాక్టర్ సుష్మితారెడ్డికి రూ.10లక్షలు ఉన్నాయి. మొత్తం చరాస్తి ఆస్తులు రూ.1,14,37,712, భార్య డాక్టర్ సుష్మితా రెడ్డికి 1,44,57,569 ఉన్నాయి. స్థిరాస్తులు రూ.12,17,30,000, భార్య డాక్టర్ సుష్మితారెడ్డికి రూ.11,43,15,000 ఉన్నాయి. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు రూ.3.24,57,248, భార్యకు రూ.1.75,14,991 ఉన్నాయి.

డాక్టర్ చదలవాడ ఆస్తి ఇలా...

అరవిందబాబుకు బ్యాంకు బాలెన్స్ రూ.5,33,67,400 ఉండగా, భార్య సుధారాజేశ్వరి పేరుపై రూ.2,41,900 ఉన్నాయి. కుటుంబ సభ్యులు (హెచ్‌యుఎఫ్)పై రూ.62,88,100 ఉన్నాయి. మొత్తం చరాస్తులు అరవిందబాబుకు రూ.23,85,48,943 ఉండగా భార్యకు రూ.2,66,52,707, హెచ్‌యుఎఫ్‌పై రూ.1,64,94,021 ఉన్నాయి. స్థిరాస్తులు డాక్టర్ అరవిందబాబుకు రూ.6,53,96,850 ఉండగా భార్యకు రూ.1,04,53,050, హెచ్‌యుఎఫ్‌పై రూ.6,63,90,120 ఉన్నాయి. రుణాలు రూ.24,50,89,590 ఉండగా, భార్యకు రూ.79లక్షలు ఉన్నాయి. నియోజకవర్గంలోని పలు స్టేషన్లలో వివిధ సెక్షన్ల కింద 22కేసులు ఉన్నాయి.

భాష్యం ప్రవీణ్ ఆస్తి రూ.28.15 కోట్లు

పెదకూరపాడు టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ పేరిట చర, స్థిరాస్తులు విలువ రూ.8,16,75,630 ఉన్నాయి. ఆయన భార్య లావణ్య పేరుమీద రూ.19,98,76,860 ఉన్నట్లు చూపారు. ప్రవీణ్ మీద ఎలాంటి కేసులు, అప్పులు లేవు. భార్య భాష్యం లావణ్య పేరు మీద రూ.1,90,57,560 అప్పులు ఉన్నట్లు అఫిడవిట్‌లో దాఖలు చేశారు.

రెండవ రోజు నామినేషన్ల దాఖలు ఇలా..



రిటర్నింగ్ అధికారికి నామినేషన్‌పత్రాలు అందజేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి



ఆర్‌ఓ ఎ.శ్యాం ప్రసాద్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

నరసరావుపేట: నియోజకవర్గానికి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు, సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, పట్టణ కన్వీనర్ ఎస్.ఎ.హనీఫ్‌తో కలిసి ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో పి.సరోజినీకి నామినేషన్‌పత్రాలు అందజేశారు. కాగా, ఈ నెల 24న భారీ ర్యాలీతో పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్‌తో కలిసి అసెంబ్లీ నియోజకవర్గానికి డాక్టర్ గోపిరెడ్డి మరో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు సమాచారం.

మాచర్లలో పీఆర్కే

మాచర్ల రూరల్: నియోజక వర్గ వైఎస్సార్ సీపీ శాసనసభ అభ్యర్థిగా పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.శ్యాం ప్రసాద్‌కు నామినేషన్ సెట్లను అందజేశారు. ఆయనతోపాటు సోదరి జవ్వాజి నాగమణి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరుమాముల శ్రీనివాస శర్మ, పట్టణాధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాది చల్లా రామిరెడ్డిలు ఉన్నారు. టీడీపీ అభ్యర్థిగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం నామినేషన్‌ను అందేశారు.

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తరఫున...

వినుకొండ(నూజెండ్ల): ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు తరపున కుటుంబ సభ్యులు బొల్లా రమేష్, ఎమ్మెల్యే కుమారుడు గిరిబాబుతో కలసి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అలాగే టీడీపీ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే జి.వి ఆంజనేయులు నామినేషన్ దాఖలు చేశారు. రెండవ రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయి.



వినుకొండ అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు తరపున నామినేషన్ వేస్తున్న బొల్లా రమేష్

జల్సాలే హాబీ..వృత్తి చోరీ

- సాంకేతిక సాయంతో పోలీసులకు పట్టుబడ్డ ఘరానదొంగ
- రూ.30.50 లక్షల విలువైన బంగారం, బైక్ స్వాధీనం
- ఒకేసారి 9 కేసులు ఛేదించిన చిలకలూరిపేట రూరల్ పోలీసులు
- దర్యాప్తులో పాల్గొన్న వారందరికీ జిల్లా ఎస్పీ అభినందనలు

చిలకలూరిపేటటౌన్: సాంకేతిక పరిజ్ఞానంతో ఘరాన దొంగతనాలకు పాల్పడే ఓ జల్సారాయుడిని చిలకలూరిపేట రూరల్ సర్కిల్ పోలీసులు పట్టుకున్నారు. అతని నుంచి రూ.30.50 లక్షల విలువైన 42 సవర్ల బంగారం, బైకు స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరుపరిచారు. తక్కువ సమయంలోనే ఎంతో చాకచక్యంగా కేసును ఛేదించిన ఆ పోలీసుల్ని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అభినందించారు. చిలకలూరిపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను సీఐ పి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో ఈనెల 3వ తేదీన గ్రామానికి చెందిన బత్తుల పూర్ణ ఇంట్లో పట్టపగలే చోరీ జరిగింది. బంగారం మాయం అయిందంటూ పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు అందింది. రంగంలోకి దిగిన నరసరావుపేట డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ పర్యవేక్షణలో రూరల్ సీఐ పి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో కేసు దర్యాప్తుకు వేర్వేరు బృందాలను ఏర్పాటు చేశారు. చోరీ చేసిన తీరు, నిందితుడి ఆనవాళ్లను సాంకేతికంగా రూపొందించుని భిన్నకోణాల్లో దర్యాప్తు కొనసాగించారు. జిల్లాలోని వినుకొండ మండలం పెదకంచర్ల గ్రామానికి చెందిన పప్పోడు, వీరాంజీ అలియాస్ గుడిపాటి వీరాంజనేయులు ఈ చోరీ చేసినట్లు ఆధారాలతో నిర్ధారించారు. ఈనెల 18వ తేదీన చోరీ జరిగిన గ్రామంలోనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రూ.30.50 లక్షల విలువైన 42 సవర్ల బంగారం, బైకు స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు మరో తొమ్మిది కేసుల్ని ఛేదించారు. నిందితుడు చెడువ్యసనాలకు బానిసై విలాసాల కోసం చోరీనే వృత్తిగా ఎంచుకుని, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ రూరల్ మండలాల్లో తాళాలు వేసిన ఇళ్లనే టార్గెట్ చేసుకున్నాడు. తన వృత్తికి ఆటంకం కలగకుండా సినీ స్టైల్లో గ్రామీణ ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి..సీసీ కెమెరాలు లేని ప్రాంతాలను ఎంచుకుని..ఎలాంటి ఆధారాలు పోలీసులకు చిక్కకుండా దర్జాగా చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో వెలుగు చూశాయి. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్‌లలో వీరాంజీపై పాతికకు పైగా చోరీ కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు హాజరపరిచగా కేసును ఛేదించిన సీఐ పి శ్రీనివాసరెడ్డి, రూరల్ ఎస్ఐలు నాదెండ్ల ఎస్ఐ జె బలరాంరెడ్డి, రూరల్ ఎస్ఐలు జి రవికృష్ణ, వి బాలకృష్ణ, యడ్లపాడు ఎస్ఐ జె శామ్యూల్ రాజీవ్‌కుమార్, ఏఎస్ఐ రోసిబాబు, హెడ్‌కానిస్టేబుల్ శేషిరెడ్డి, దేవరాజు, కానిస్టేబుల్స్ ఇర్మియ, అశోక్, శివప్రసాద్, నాగరాజులను జిల్లా ఎస్పీ అభినందించారు.



కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ పి శ్రీనివాసరెడ్డి, మూడు మండలాల ఎస్ఐలు, సిబ్బంది

ధూళిపాళ్ల 'పాల'నంతా అవినీతిమయం

పా'పాల' ధూళిపాళ్ల .. అవినీతి అనకొండ

- 'సాక్షి' కథనం నూటికి నూరుపాళ్లు నిజం
- వైఎస్సార్ సీపీ పొన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ
- 23న నామినేషన్ దాఖలు చేస్తున్నా భారీగా తరలిరండి
- వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపు

పొన్నూరు: పొన్నూరులో పాతికేళ్ల టీడీపీ పాలనలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించి, అవినీతిలో మాత్రం ఘనత సాధించిన నేతగా టీడీపీ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చరిత్ర సృష్టించారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ఆరోపించారు. పొన్నూరులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పా'పాల' ధూళిపాళ్ల ..అవినీతి అనకొండ అంటూ మాజీ ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ అక్రమాలపై 'సాక్షి' ప్రచురించిన కథనంలో నూటికి నూరుపాళ్లు నిజముందని పేర్కొన్నారు. ఓట్ల కోసం తిరిగే సమయంలో ధూళిపాళ్ల తాను ఎమ్మెల్యేగా చేసిన కాలంలో చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక, ఎదుటి వారిపై దుష్ప్రచారాలు చేయటం సిగ్గుచేటన్నారు. చేసిందేమైనా ఉంటే చెప్పుకుని దర్జాగా ఓట్లడగాలని, ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని నరేంద్రకు హితవు పలికారు. సంగం డెయిరీని తన సొంత జేబు సంస్థగా మలచుకుని పాడిరైతుల కష్టాన్ని అక్రమంగా స్వాహా చేస్తున్నాడని మండిపడ్డారు. ఉచిత కంటి వైద్యశిబిరాల పేరుతో సంగం డెయిరీలో నేత్ర శిబిరాలు పెట్టి రూ.లక్షలు కాజేస్తున్నాడని ఆరోపించారు. పాడిరైతుల కష్టార్జితాన్ని అక్రమంగా దోచేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని అన్నారు.



మాట్లాడుతున్న అంబటి మురళీకృష్ణ

ప్రజలకు మరింత సేవ చేసేందుకు వచ్చా...

రెండేళ్లుగా తన ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలతో మమేకమయ్యాయని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీకృష్ణ తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు మరింత సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని, తనకు అవకాశం ఇచ్చి ఈ ఎన్నికలలో ఫ్యాను గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈనెల 23వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు.

పల్లె నుంచి పార్లమెంటుకు 'నందిగం'

జగన్ పాలనలో సామాన్యుడికి అందలం

సాక్షి ప్రతినిధి, బాపట్ల: రాష్ట్రంలో పచ్చ పార్టీ వందల కోట్ల రూపాయలు ఉన్నవారినే పార్లమెంటు అభ్యర్థులుగా నిలబెట్టి వారి నుంచి డొనేషన్ల రూపంలో భారీగా వసూలు చేసింది. ఎన్నికల్లో మంచినీళ్ల ప్రాయంగా డబ్బులు ఖర్చు చేస్తామన్న హామీతోనే పార్లమెంటు టికెట్ ఇచ్చింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇందుకు భిన్నంగా వ్యవహరించారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు. సామాన్యులకు టికెట్లు కేటాయించారు. గత ఎన్నికలతోపాటు తాజా ఎన్నికల్లో ఇదే పద్ధతి అవలంభించారు. గత ఎన్నికల్లో బాపట్ల లోక్‌సభ అభ్యర్థిగా అతి సామాన్యుడైన నందిగం సురేష్‌బాబును ఎంపికచేశారు. సీఎం నిర్ణయానికి ఆమోదముద్ర వేసిన ఓటర్లు ఆయన్ను గెలిపించారు. నందిగం సురేష్‌ను రెండోసారి అభ్యర్థిగా ఎంపిక చేయడం, సామాన్యులకు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యత తేటతెల్లం చేస్తోంది. సురేష్ అఫిడవిట్‌ను పరిశీలిస్తే ఆయన ఎంతటి సామాన్యుడో ఇట్టే తెలిసిపోతుంది. శుక్రవారం నామినేషన్ వేసిన నందిగం సురేష్ సమర్పించిన అఫిడవిట్‌లో స్థిర, చర ఆస్తులు రూ.78,48,075 ఉండగా, ఆయన సతీమణి పేరుతో రూ.41,16,361 మాత్రమే ఉన్నాయి. బ్యాంక్ రుణాలు సురేష్ పేరుపై 77,05,169, భార్య పేరుతో 9,20,150 ఉన్నాయి.

జిల్లాలో రెండోరోజు 12మంది నామినేషన్

- వైఎస్సార్ సీపీ నుంచి ముగ్గురు, టీడీపీ నుంచి నలుగురు
- పార్లమెంటు స్థానానికి ఇండిపెండెంట్‌గా న్యాయవాది నామినేషన్

నరసరావుపేట: జిల్లా వ్యాప్తంగా రెండో రోజైన శుక్రవారం పలు పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా 12మంది నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో ఒకరు పార్లమెంటుకు ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేయటం గమనార్హం. మిగతా 11మందిలో వైఎస్సార్ సీపీ నుంచి ముగ్గురు అభ్యర్థులు, టీడీపీ నుంచి నలుగురు అభ్యర్థులు దాఖలు చేశారు. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి ఇద్దరు, ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా తమ నామినేషన్లు వేశారు. నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే..నరసరావుపేట నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి (వైఎస్సార్‌సీపీ) ఒక్కరే నామినేషన్ దాఖలు చేయగా, మాచర్ల నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(వైఎస్సార్ సీపీ), జూలకంటి బ్రహ్మనందరెడ్డి (టీడీపీ), బచ్చు వెంకటేశ్వర్లు (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా)లు తమ నామినేషన్ రిటర్నింగ్ అధికారికి అందజేశారు. వినుకొండ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు(వైఎస్సార్‌సీపీ), మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు (టీడీపీ)లు నామినేషన్ దాఖలు చేశారు. చిలకలూరిపేట నుంచి తన్నీరు రత్నకుమారి (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా) నామినేషన్ వేయగా, గురజాల నుంచి యరపతినేని శ్రీనివాసరావు, యరపతినేని రమేష్ బాబు (టీడీపీ), కోయ రామారావు (ఇండిపెండెంట్) నామినేషన్లు వేశారు. సత్తెనపల్లి నుంచి షేక్ దరియావలి(ఇండిపెండెంట్) నామినేషన్ వేశారు. స్థానిక న్యాయవాది అబ్దుల్ రజాక్ పార్లమెంటు నియోజకవర్గానికి ఇండిపెండెంట్‌గా తన నామినేషన్‌ను జిల్లా ఎన్నికల అధికారి ఎల్.శివశంకర్‌కు అందజేశారు.

క్లుప్తంగా

యువకుడిపై పోక్సో కేసు

సత్తెనపల్లి: విద్యార్థి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. పట్టణ సీఐ శ్రీనివాసరావు కథనం ప్రకారం.. స్థానిక 4వ వార్డుకు చెందిన ఓ బాలుడు ఐదో తరగతి విద్యనభ్యసిస్తున్నాడు. అయితే ఈ నెల 17న చెక్క పనిచేసే నానిపోగు నాగరాజు ఆ విద్యార్థిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

టీడీపీ సమావేశంలో మెప్మా ఆర్‌పీ!



పుల్లారావు వెనుక నీరజ (వృత్తంలో)

చిలకలూరిపేట: స్వయం సహాయక సంఘాలకు చెందిన వారిని ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. అయినా వాటిని బేఖాతరు చేస్తూ చిలకలూరిపేట పట్టణ పరిధిలో మెప్మా విభాగంలో పనిచేసే ఓ రిసోర్స్ పర్సన్ ఏకంగా టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పాల్గొనడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. బీసీ సంఘ నాయకులు తనకు మద్దతు ప్రకటించారని ఈ సమావేశాన్ని ప్రత్తిపాటి పుల్లారావు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా విభాగంలో ఆర్‌పీగా పనిచేస్తున్న గోలి నీరజ పాల్గొని ప్రత్తిపాటికి మద్దతు తెలిపారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

చైత్రమాస బ్రహ్మోత్సవాలు ప్రారంభం



నగరోత్సవంలో ఈఓ రామరావు తదితరులు



మంగళస్నానాలు చేయిస్తున్న ఆలయ అర్చకులు

- దుర్గామల్లేశ్వరులకు మంగళ స్నానాలు
- వధూవరులుగా ఆదిదంపతులు
- వెండి పల్లకీపై స్వామివార్ల నగరోత్సవం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శుక్రవారం చైత్రమాస బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్లకు మంగళస్నానాలు నిర్వహించారు. ఆలయ స్థానాచార్య శివప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకుడు మల్లేశ్వర శాస్త్రి, వైదిక కమిటీ సభ్యులు కోట ప్రసాద్, రంగావజ్ఝల శ్రీనివాసశాస్త్రి పర్యవేక్షణలో గంగ, పార్వతి(దుర్గ) సమేత మల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులకు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పంచామృతాలతో అభిషేకాలు జరిపించారు. అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఆది దంపతులను నూతన వధూవరులుగా అలంకరించారు. సాయంత్రం మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవనం, అంకురార్పణ, అగ్నిప్రతిష్టాపన వంటి వైదిక కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఈఓ కె.ఎస్.రామరావు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పెళ్లి కుమార్తెగా దుర్గమ్మ

చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారిని పెళ్లికుమార్తెగా అలంకరించారు. ఆది దంపతులకు మంగళస్నానాలు, నూతన వధూవరులుగా అలంకరణ అనంతరం మధ్యాహ్నం అమ్మవారికి మహా నివేదన సమర్పించిన పిమ్మట పెళ్లికుమార్తెగా నుదిటన బాసికం, కల్యాణ తిలకం, బుగ్గన చుక్కను ఆలయ అర్చకులు అలంకరించారు.

వెండి పల్లకీపై ఆదిదంపతులు

చైత్రమాస బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తొలి రోజు దుర్గామల్లేశ్వర స్వామి వార్లను వెండి పల్లకీపై ప్రతిష్ఠించి నగరోత్సవాన్ని నిర్వహించారు. మహామండపం దిగువన వెండి పల్లకీపై ఆశీనులైన దుర్గామల్లేశ్వర స్వామి వార్లకు ఆలయ ఈఓ రామరావు పూజలు నిర్వహించిన నగరోత్సవాన్ని ప్రారంభించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ భక్తజనుల కోలాట నృత్యాలతో నగరోత్సవం ముందుకు సాగింది.

సకల దేవతలకు ఆహ్వానం

చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం మల్లేశ్వర స్వామి వారి ఆలయం వద్ద ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సకల దేవతలకు ఈ బ్రహ్మోత్సవాల ఆహ్వానం పలుకుతూ గరుడ పతాకాన్ని ఆవిష్కరించారు. పూజల్లో ఆలయ అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

ప్రజాదరణ జగనన్న వైపే ఉంది

- వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో మంత్రి అంబటి రాంబాబు, నాయకులు

ప్రచార పర్వం

సత్తెనపల్లి: కూటమి నేతలు కట్టకట్టుకు వచ్చినా ప్రజాదరణ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి వైపే ఉండటంతో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమని, పార్టీలో చేరికలకు ఇదే నిదర్శనమని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం రాజుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ నుంచి జంగం నరసింహారావు, యామర్తి సురేష్, కుర్ర తిరుపతిరావు, మెట్టల రోశయ్యలు వైఎస్సార్ సీపీలో చేరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులిబండ్ల అశోక్, నాయకులు మర్రి సుబ్బారెడ్డి, చిట్టా విజయ్ భాస్కరరెడ్డి, పాలువాయి ఆదినారాయణ, తోట లక్ష్మీనారాయణ ఉన్నారు.

జగనన్న పాలనకు మెచ్చి...

నరసరావుపేట: మండలంలోని పెట్లూరివారిపాలెం ఎస్‌సీ కాలనీకి చెందిన 30 కుటుంబాల వారు గురువారం రాత్రి టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. పట్టణంలోని ప్రకాష్‌నగర్ పార్టీ కార్యాలయంలో వీరందరికీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మళ్లీ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఇక్కడ పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీచేసే డాక్టర్ పి.అనీల్‌కుమార్ యాదవ్, తనకు హ్యాట్రిక్ విజయం సాధించేందుకు కృషి చేయాలని కోరారు.

వినుకొండలో...

వినుకొండ(నూజెండ్ల): వినుకొండకు చెందిన ప్రముఖ కాపు నాయకులు బట్టగిరి లక్ష్మణ్ టీడీపీ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు లక్ష్మణ్‌కు పార్టీ కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామం టీడీపీ చెందిన 5 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేరారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా అనిల్‌కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు.



లక్ష్మణ్‌ను ఆహ్వానిస్తున్న బొల్లా బ్రహ్మనాయుడు



వేల్పూరు గ్రామస్తులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



పెట్లూరివారిపాలెం వాసులతో డాక్టర్ గోపిరెడ్డి



డాక్టర్ గోపిరెడ్డి సమక్షంలో చేరిన బీసీలు

ఇసప్పాలెంలో...

నరసరావుపేట రూరల్: బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రాజకీయంగా ప్రోత్సహిస్తున్న పార్టీ వైఎస్సార్‌సీపీ మాత్రమేనని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని ఇస్సప్పాలెంలో శివలింగం రవీంద్రబాబు ఆధ్వర్యంలో 50 బీసీ కుటుంబాలు గురువారం రాత్రి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మక్కెన లక్ష్మీనారాయణ, దాసరి నాగరాజు, కుంచాల కిరణ్‌కుమార్, తలారి ఏడుకొండలు, దాసరి వెంకటేశ్వరరావు, మక్కెన ధర్మతేజ, కిలారి సురేష్, అవధానం కళ్యాణ్, కార్తీక్, కిలారి మహేష్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అమరావతి పల్లపువీధిలో...



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరి శంకరరావు

అమరావతి: స్థానిక పల్లపువీధిలో టీడీపీ నుంచి నాయకులు, కార్యకర్తలు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యుడు నంబూరు శంకరరావు సమక్షంలో శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కాపు నాయకుడు రాఘవపురపు రమేష్ ఆధ్వర్యంలో 35 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా నంబూరు శంకరరావు రాఘవపురపు రమేష్ జక్కంశెట్టి ప్రసాద్, గాలి రామకృష్ణ, గాలి కోటేశ్వరావు, నరసింహా రావు, లక్ష్మణ, జక్కంశెట్టి వెంకటేశ్వర రావు, రాఘవాపురపు బీబీ, గుంటూరు ప్రసాద్, కోనూరు సుబ్బారావు, రాఘవాపురపు గోపాలరావు, గుంటూరు శివయ్య, గుంటూరు నాగమల్లేశ్వర రావు, రాఘవాపురపు భవానీ ప్రసాద్, స్వర్ణ రాంబాబు, నరేంద్ర, శ్రీను, బందరు మల్లి, రామరెడ్డి చిన్నా, జక్కంశెట్టి నాగేంద్ర, రామశెట్టి పెద్దోడు, ముదిగొండ పుల్లారావు, నాగులు, పుష్పావతి, చిన్నమ్మ, లక్ష్మీలతో పాటు మొత్తం 35 కుటుంబాల వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ గతంలో జరిగిన అభివృద్ధికి, ఈ ఐదేళ్లలో జరిగిన అభివృద్ధికి తేడా చూడాలని కోరారు. కులం, మతం, పార్టీలు చూడకుండా అందరికీ అభివృద్ధితో పాటు సంక్షేమం అందించానన్నారు. సీఎం జగన్ పాలనలో చేసిన మంచి, జరిగిన అభివృద్ధి చూసి ఎంతోమంది పార్టీలో చేరుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వజీరాబాద్ బ్రాంచి-20426, నల్గొండ జిల్లా.

ముందస్తు అమ్మకం ప్రకటన

రూల్ 8(6) యొక్క నిబంధనల ప్రకారం జారీచేయడమైనది.
ఋణగ్రహీత యొక్క పేరు: శ్రీ కంభంపాటి సాంబశివరావు, తండ్రి: అంజనేయులు, ఇంటి నెం. 7-112, యస్‌బిఐ రోడ్డు, దాచేపల్లి, దాచేపల్లి (మం), గుంటూరు జిల్లా-522414.
డియర్ సర్,
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8(6) క్రింద ప్రకటన
అకౌంట్ నెం: 39126740401(ABAL)
ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల వ్యవధి ముగిసిన తరువాత ఏదైనా తేదీన బహిరంగ ఈ-వేలం ద్వారా దిగువ షెడ్యూలులో పూర్తిగా వివరించబడిన తనఖా / తాకట్టు / బ్యాంక్‌కు చార్జ్ చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించబడును.
ఈ-వేలం ద్వారా ఆస్తులను విక్రయించాలని బ్యాంకు వారు నిర్ణయించినప్పుడు ప్రత్యేక బహిరంగ ఈ-వేలం నోటీసును మీకు పంపబడుతుంది.

స్థిరాస్తి యొక్క వివరములు

09-09-2019 తేదీగల రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.4919/2019 ద్వారా శ్రీ కంభంపాటి సాంబశివరావు, తండ్రి: అంజనేయులు పేరునగల ఆస్తి. గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గురజాల యస్‌ఆర్‌ఓ, దాచేపల్లి మండలం, దాచేపల్లి గ్రామపంచాయతీ, పాత డోర్ నెం.7-128, అసెస్‌మెంట్ నెం.4825, న్యూ డోర్ నెం.13-171, అసెస్‌మెంట్ నెం.2571, సర్వే నెం.995/15 నందు 88 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలము మరియు 759 చ॥అ॥ విస్తీర్ణముగల ఆర్‌సిసి ఇంటికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: ఉత్తరం: [illegible] యొక్క ఇల్లు (36 అ॥); దక్షిణం: [illegible] యొక్క స్థలము (36 అ॥); తూర్పు: పంచాయతీ బజారు (22 అ॥); పడమర: కంభంపాటి బ్రహ్మయ్య యొక్క ఇల్లు (22 అ॥).

తేది: 16.04.2024
ప్రదేశం: వజీరాబాద్
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రభుత్వోద్యోగులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్ సూచన



కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

నరసరావుపేట: ఏ ప్రభుత్వ ఉద్యోగి ఓటు హక్కు మిస్ అవ్వకుండా సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో అత్యవసర శాఖలు, పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల విధులలో ప్రజా రవాణకు ఇబ్బంది కలగకుండా బస్సులను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే వారు వచ్చే నెల 5, 6, 7 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏ నియోజకవర్గానికి ఎన్ని పోస్టల్ బ్యాలెట్లు వెళ్తున్నాయి, అదేవిధంగా ఇతర జిల్లాలకు వెళ్లవలసిన పోస్టల్ బ్యాలెట్ వివరాలు త్వరితగతిన నివేదికలు అందించాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, నోడల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ అడ్మిషన్స్ FAST TRACK: (ఇంటర్/ డిగ్రీ/ డిప్లొమా /బీటెక్ ఫెయిల్) ఇండియా/UK/ USA/ యూరప్‌లో MS / MBA / MBBS / LLB / PG / PHD / ఫార్మసీ/నర్సింగ్ [illegible] అవకాశం: 7893080835

SERVICES

■ మైత్రిలీస్ హాస్టల్(స్టూడెంట్స్&వర్కింగ్ ఉమెన్స్) &స్నేహిత మహిళా వృద్ధాశ్రమం 50 +వృద్ధ మహిళలకు ఏసి&నాన్ ఏసి రూమ్స్, వైద్య సదుపాయం, అన్ని వసతులతో కలవు. 4/19 బ్రాడీపేట, గుంటూరు. 8977501983, 7780224983

BUSINESS OFFER

■ పెట్టుబడి లేకుండా మీ నైపుణ్యం(Talent)తో డబ్బులు సంపాదించాలనుకుంటున్నారా Part time/ Full time/గుంటూరు లోకల్‌వాళ్ళకు మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. సంప్ర: 8688194620

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) 88024 89999

HEALTH CARE

■ త్రాగుడు మాన్పించండి, త్రాగేవారికి తెలియకుండానే, అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు కొట్టకల్ కేరళ మందులతో వైద్యం. సంప్ర॥ 9440870099

LOST

■ I, Chinta Uma Maheswari, Gundlapadu, Veldurthy mandal, lost my Original Certificates of Inter in bus travelling from Macherla to Hyderabad. If found Please Call : 8555923970.

REAL ESTATE

■ గుంటూరు,బెజవాడ, Hyd,మంగళగిరి, రాజా, పెదకాకాని, గోరంట్ల,లాం, GPR,జనచైతన్య, రామకృష్ణ, OKసిటీ,మోగసిటీ, రాజధాని ప్లాట్స్, పొలాలు అ/కో స్పాట్‌రిజిస్ట్రేషన్ 8639001165, 9849473838

TOLET

■ ఇంకొల్లు పర్చూరు రోడ్ మెయిన్ సెంటర్ నందు 3rd floorలో 2700sft విశాలమైన హాల్, హాస్పిటల్, ఆఫీసులకు, కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును. బ్యాచిలర్ రూమ్స్ with Attanched Bath Room కూడా అద్దెకు కలవు. సంప్ర: 9396334500

WANTED

■ ప్రముఖ సెక్యూరిటీసంస్థలో గుంటూరు, తాడికొండ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు (M)కావలెను. అ:10th లోపు, వ:55సం॥ లోపు,మంచిజీతం 9704060536,9640163571

■ గుంటూరు, గోరంట్లలోని ప్రముఖ ఆయుర్వేదిక్ హాస్పిటల్ నందు పనిచేయుటకు కంప్యూటర్ అనుభవం కలిగిన రిసెప్షనిస్ట్, లేడీ అకౌంటెంట్. జీతం:10-15వేలు 9440870099

■ ప్రముఖ సంస్థలో సెక్యూరిటీ గార్డ్స్ ఇంఛ్ కావలెను. 8 గం॥ డ్యూటీ పేరేచర్ల, చెరుకుపల్లి, బాపట్ల నందు పనిచేయాలి. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర: 8106220281

■ మీ గ్రామం / పట్టణంలోనే ఉంటూ అదనపు ఆదాయం కొరకు కొద్దిపాటి పెట్టుబడి పెట్టగలిగి పార్ట్‌టైం మార్కెటింగ్ చేయగలవారు సంప్రదించండి. R.V.మార్కెటింగ్ ఏజెన్సీస్, Hyd. 72 888 555 69

■ ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థలో పని చేయుటకు అనుభవజ్ఞులైన, ఉద్యోగ అవకాశాల కొరకు చూస్తున్న బిజినెస్ లేయు, గృహిణులు, రిటైర్డ్ పర్సన్స్ కావలెను. సంతోష్‌కుమార్ 8978359994

■ గుంటూరులోని ప్రముఖ విద్యాసంస్థ ఆఫీసు నందు పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్ & లేడి టెలికాలర్స్ కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ జీతం+కమీషన్. 9581055942, 7386745733

■ గుంటూరు బ్రైటుపేటలోని రిటైల్ & హోల్‌సేల్ ఆప్టికల్ షాపు నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ అర్హత కలిగిన సేల్స్‌మెన్స్ M/F కావలెను. సంప్ర॥ 6281809223

■ ప్రముఖ MNCకంపెనీలోASOగా వర్క్ చేయుటకు డిగ్రీ అర్హత కలిగిన గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగులు & కన్సల్టెంట్ గా 10th క్లాస్ పాస్ అయిన అభ్యర్థులు కావలెను. జీతము+ అలవెన్స్+ కమీషన్ 9848647051, 9059150774

■ ఉద్యోగ అవకాశములు: ప్రముఖ ట్రాక్టర్ షోరూం తిరుమల ట్రాక్టర్స్ పిడుగురాళ్ళ మరియు వినుకొండ బ్రాంచిల నందు పనిచేయుటకు బ్రాంచ్ మేనేజర్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవమును బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 88866 39686

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ చేయుటకు స్త్రీ/ పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500 rs. 9502615217, 9059663584

ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

■ RK ఇంజనీరింగ్ కాలేజీలో బాయ్స్ & గరల్స్ హాస్టల్ నందు పనిచేయుటకు వంట మాస్టర్స్, వార్డెన్స్, స్కావెంజర్స్(బాత్ రూమ్ క్లీన్ చేయుటకు) మరియు సెక్యూరిటీ సిబ్బంది కావలెను. సంప్ర॥ కేతనకొండ గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ. 9701473399

■ ప్రముఖ బార్ & రెస్టారెంట్ నందు పని చేయుటకు [illegible] 8143198968, 8673271161

■ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిక్రూట్ VRS స్టేట్, సెంట్రల్ ఎంప్లాయిస్, గృహిణులు, టీచర్స్, రియల్ ఎస్టేటర్లు కావలెను. వ: 35-65 yrs. [illegible] 99083 98672

■ గుంటూరులోని ప్రముఖ హైజనిక్ సర్వీస్ ఆఫీసులో ఆఫీసు అసిస్టెంట్ పని చేయుటకు 10వ తరగతి విద్యార్హత 2 వీలర్ Driving తెలిసిన వివాహిత మహిళ కావలెను. సంప్ర: 75694 78729

■ డ్వాక్రా మహిళలు, ఉద్యోగస్థులు, ఇంట్లో ఉంటూ పెట్టుబడి లేకుండా [illegible] 9491965565

■ ప్రముఖ [illegible] 35000/- [illegible] 9642218184

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించబడే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వవలసిందిగా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటికి ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దని, పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వర్షపునీరు ఒడిసిపట్టేలా చర్యలు చేపట్టండి



నరసరావుపేట: రానున్న వర్షాకాలం (సౌత్‌వెస్ట్ మాన్సూన్) నాటికి వచ్చే వర్షం నీటిని ఫామ్ పాండ్స్‌లో ఒడిసి పట్టేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మండల పరిషత్ అభివృద్ధి అధికారుల (ఎంపీడీవో)ను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకంపై ఎంపీడీవోలతో కలెక్టర్ ఛాంబర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అమృత్ సరోవర్, మినీ అమృత్ సరోవర్, ఫాం పాండ్స్ పై నిర్దేశిత లక్ష్యాలను సాధించే విధంగా ఎంపీడీవోలు దృష్టి సారించి ఆ లక్ష్యాలను చేరుకునే విధంగా పనులు చేపట్టాలన్నారు. కష్టమైన పనులలో ఉత్సాహంగా పనిచేసే వారిని ఎంపికచేసి వారిద్వారా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఎంపీడీవోలు పై మూడు కార్యక్రమాల పై దృష్టి సారించి పురోగతి సాధించాలన్నారు. ఒక్కొక్క ఫామ్‌పాండ్ నిర్మాణానికి ఎన్నిరోజులు పడుతుంది, ఎంతమంది లేబర్ అవసరం అవుతుంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి సంరక్షణ పనులను మే మూడోవారం నాటికి పూర్తి చేయాలన్నారు. అటవీ ప్రాంతానికి సంబంధించి పాండ్స్ ఏర్పాటులో అటవీ అధికారి, ఇ పీడీ డ్రామా సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మేరకు చర్యలు చేపట్టాలన్నారు. లేబర్ బడ్జెట్ సాధనపై దృష్టిసారించాలన్నారు. సరాసరి వేతనం జిల్లాలో రూ.250 ఉండేలా అందరు మండలాధికారులు యావరేజ్ వేతనంపై దృష్టి సారించాలన్నారు. సరైన సమయంలో వేతనాలు అందుతున్నాయా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. హార్టికల్చర్ (ఉద్యానవన పంటలు) వైపు రైతులు మొగ్గు చూపేలా అవగాహన కల్పించి జిల్లాలో మరిన్ని ఎకరాలలో ఉద్యానవన పంటలు, మునగ సాగు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

గురజాలలో వైఎస్సార్ సీపీ ప్రచారం విస్తృతం

- భారీగా పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- ప్రచారంలో దూసుకుపోతున్న కాసు మహేష్‌రెడ్డి



ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



ప్రచారంలో వైఎస్సార్‌సీపీ జెండాలతో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు,



ప్రచారంలో పోటెత్తిన ప్రజలు

పిడుగురాళ్ల: వైఎస్సార్ సీపీ గెలిపించాలని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి శుక్రవారం పట్టణంలో ప్రచార కార్యక్రమం హోరెత్తించారు. పట్టణంలోని 27, 28 వార్డుల్లో విస్తృత ప్రచారం చేశారు. ముందుగా గుంటూరు బస్టాండ్ సెంటర్ నుంచి ప్రారంభించి కనక దుర్గమ్మ దేవాలయం వరకు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రచార కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై జై జగన్...జైజై కాసు అంటూ నినాదాలతో హోరెత్తించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాలతో ప్రచారం కార్యక్రమం నిండిపోయింది. అడుగడుగున పట్టణ ప్రజలు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యేగా కాసు మహేష్‌రెడ్డి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ జెండాలతో నృత్యాలు చేస్తూ ప్రజలలో నూతన ఉత్సాహాన్ని కల్పించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డితోపాటు మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్ చింతా వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, నర్సరావుపేట పార్లమెంట్ పరిశీలకులు రేపాల శ్రీనివాసరావు, కౌన్సిలర్లు తురకా ముక్కంటి, గర్నె నాగేశ్వరారవు, కోలా పుల్లయ్య, ఆవులయ్య, ఆర్య, మల్లి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

కారెంపూడి: కారెంపూడి మండలం నరమాలపాడు గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు టీడీపీని వీడి శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికి ప్రభుత్వ విప్, వైఎస్సార్ సీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వైఎస్సార్ సీపీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అందరిని పేరు పేరునా పలకరించి పార్టీలో చేరిన వారికి పీఆర్కే అభినందనలు తెలిపారు. పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో దేవండ్ల మంగయ్య, పాతూరి శివయ్య, పాతూరి కోటయ్య, మైలపల్లి రామయ్య, అక్కిశెట్టి నరసింహారావు, అక్కిశెట్టి కిష్టయ్య తదితరులున్నారు. కార్యక్రమంలో గ్రామ ఇన్‌చార్జ్ సర్పంచ్ బుర్రి రామ గురవయ్య, పార్టీ నాయకులు గుండ్లకుంట వెంకటేశ్వరరెడ్డి, యాకసిరి తిరుపతిరావు, రామ్మడుగు సత్యనారాయణ, సైదారావు, దారివేముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 20 కుటుంబాలు

దాచేపల్లి: మండలంలోని భట్రుపాలెం గ్రామంలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. టీడీపీ నేతలు బాణావత్ హనుమంత్, కె. శివనాయక్, కె. నరసింహ, కె. కొండానాయక్, భూక్యా నరసింహ, బి. శంకర్, కె. సోమ్లా, బి. వెంకటేశ్వర్లు నాయక్, బి. వెంకటేష్, కె.మంత్రునాయక్, కె.దూదియా నాయక్, కె.నరసింహనాయక్, కె. కొండనాయక్, బి. సేవాలాల్ నాయక్ తదితరులకు ఎమ్మెల్యే కాసు వైఎస్సార్‌సీపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాసు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు తమను ఆకర్షించటంతో పార్టీలో చేరినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కందుల జాను, పార్టీ మండల కన్వీనర్ కోట కృష్ణ, నగర పంచాయతీ మాజీ ఛైర్మన్ మునగా పున్నారావు, సర్పంచ్ బాణావత్ కొండానాయక్, ఎంపీటీసీ రెడ్యానాయక్, నాయకులు మందపాటి దుర్గారావు, అచ్చానాయక్, కల్యాణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



ఎమ్మెల్యే కాసు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీ కార్యకర్తలు